# ముందుచూపు

"విన్నావా రాములోదినా! ఆ పడమటింటి జానకమ్మ లేదూ? ఆపరేషన్ చేయించుకొందట. ఏం మాయికాలమొచ్చి పడిందమ్మా!"

"ఆ-ఏమన్నావ్, జానకమ్మకి ఆపరేషనా? ఎందుకూ? ఎప్పుడూ త్వరగా చెప్పేడవేం?"

"ఇంకే ఆపరేషనూ? పిల్లలు పుట్టకుండా ఉండడానికిట" అంది కళ్ళు తమాషాగా తిప్పుతూ సూరమ్మ.

"హావు! అదేం పొయ్యేకాలమే! అరుగురు పిల్లల్ని కనేటప్పటికే దానికి అలుపొచ్చిందటే? అడిగేవాళ్ళు లేరనిగాని" అంది-- తన మునుముంది పిల్లల తల్లి కాములువదిన.

"అదిసరేగాని వదినా! మీ సుందరానికి జ్వరంగా ఉండటంలేదూ?"

"విషజ్వరమొచ్చిందమ్మా! పదిహేను రోజులయినా తగ్గలేదు. వాడిమందులకే చాలటం లేదు ఎక్కడలేని డబ్బూను. పెద్దాడు చూస్తే ఎప్పుడూ దగుతూనే ఉంటాడు. వంటాడు సరేసరి. నాలుగేళ్ళ ముండ మా లక్ష్మి యింకా మాట్లాడటం లేదు. పెద్ద డాక్టర్కి చూపించాలట' ఎక్కడకని వచ్చేది. ఏంపిల్లలోకానీ నా ప్రాణం తోడేస్తున్నారనుకో, చచ్చినా పీడ విరగడయేది."

"ఏంచేస్తాం భగవంతుడు యిచ్చిం తరువాత!"

* * *

ఒసేవ్! పేరీ ఎక్కడున్నావే!

ఎందుకే అమ్మా పిలిచావు.

యింకా ఎందుకంటావేవిటే, అవతల కొంపలంటుకొంటేను. మన పిన్నిగారి కాంత లేదూ, అదేమో పిల్లలుపుట్టకుండా ఉండేందుకు, డాక్టర్ దగర కెళ్ళిందట, ఊరంతా ఒకటే గోల. అయ్యో అయ్యో, కుటుంబానికి ముప్పు తెచ్చేపని చేస్తోందికదుటే, యింతకీ పిన్ని ఎలా ఊరుకొంటోందో నా!

నాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది. పిల్లకి రెండేళ్ళొచ్చినా, ఏంమాదనకే కనిపించకపోతే యిలాంటి పాడుపనే ఏదో చేస్తుందనుకొంటూనే ఉన్నా! మరి దాని పోకులకి పిల్లలు అడ్డంకదూ! అసలు దాని దగ్గర సంసారలక్షణాలేం ఉన్నాయి కనుక అంది పేరమ్మ యీసడింపుగా!

ఆ...నీకున్నాయిలే గొప్పసంసారలక్షణాలు. నీలా ఆర్నెల్లు బాలింత, ఆర్నెలు చూలింతగా ఉంటేనే యిల్లాళ్ళు అవుతారు మరి. మిగతావాళ్ళందరూ సానివాళ్ళే మీదృష్టికి. పాపం తన్లో బాగుండక అది డాక్టర్ దగ్గరకెళ్తే ఉన్నవీలేనివీ కలిపించి ఆడిపోసుకొంటున్నారు. యిప్పుడే దానిదగ్గిరకెళ్ళి వస్తున్నా అంది ఉమ చిరాగ్గా అక్కని చూస్తూ.


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0. ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్సు, అజంపురా మార్కెట్ వద్ద—హైద్రాబాదు 2.



సి. ఉత్తర (షోలాపూర్)


పేరమ్మ, చూడమ్మ బొమ్మల్లా ఉండిపోయారు...

* * *

"ఏమమ్మా! రమా! కులాసాయేనా?" డాక్టర్ లీల అడిగింది.

"ఏం కులాసాలో - ఈ పిల్లలతో, ఏటా కాన్పులతో నా బ్రతుకు తెల్లారిపోతోంది. నిల్చుంటే నీరసం, కూర్చుంటే నీరసం. బ్రతుకంతా నిస్సారమనిపిస్తోందనుకో" అంది బాధగా రమ ఖేదంతో.

"నేను ఒకటే అంటా గాని ఏమనుకోకు. నీకా ఓపిక లేదు. పిల్లలా అరడజనుమంది ఉన్నారు. ఇటు డబ్బుకి కూడా చాలా అవస్థపడుతున్నారు. మరి యింకెందుకమ్మా పిల్లలకి నీకా సుఖం లేదు. అటు నీ పిల్లలకీ సుఖం లేదు. ఏదైనా మార్గం చూసుకో కూడదూ?" అంది నెమ్మదిగా లీల.

"అయ్యో అలాంటి పాపిష్టిమాటలనకమ్మా! ఎంత పాపం అలా చేస్తే! భగవంతుని సృష్టికి అడ్డం పడ్డట్టు కాదూ!" అంది రమ అమాయకంగా.

"ఇంత పిచ్చిదానివేవిటి రమా! నోరులేని పసిబిడ్డలకి కావలసినవి యివ్వడానికి శక్తిలేక వాళ్ళని కృశింపచెయ్యడం పాపం కాదూ? చూడు మీ రాముం! వాడికి మూడేళ్ళు వచ్చినా నిల్చోలేకపోతున్నాడు. ఎందుచేతకీ? బలహీనతవల్లేకదా! మరి వాడికి ఏం చూశావుకీ బలమైన టానిక్కూ, పళ్ళరసాలూ యివ్వగలిగావా? లేదు. మూడేళ్ళ వెధవ యీసురోమంటూ ఉంటే, వాణ్ణి చూసి బాధపడటం మాత్రం పడుతున్నావు. ఇంత బలహీనమైన పిల్లలు బ్రతికి ఏం బాగుపడతారు. బాగా ఆలోచించు. పోతే నీమాటుకు నీవూ అలానే ఉన్నావు. ముప్పై ఏళ్ళన్నా రాకుండా ముసలిదానిలా తయారయ్యావు. బంతిలా ఉండేదానివల్లా ఎముకలగూడులా అయిపోయావు. దీనికంతా కారణం ఏమిటి? అధిక సంతానమేకదా! పెళ్ళైన ఆరేళ్ళలో ఐదుగురు పిల్లలయితే ఎవరికి సుఖం? మనం ఒక జీవిని లోకంలో తీసుకొస్తున్నామంటే, వాణ్ణి ఏవిధంగా ఆదరించగలమని మొదట ఆలోచించుకోవాలి. దేవుడిచ్చాడు, పుట్టారంటం చాలా పాతసంగతి. ఆరోజుల్లో మనదేశం సిరిసంపదలతో తులతూగుతుండేది. ఇప్పుడో...శిశుసంపద మాత్రం వృద్ధి చెందుతోంది. నిముషానికి వందల సంఖ్యలో శిశుజనవాలు కలుగుతున్నాయని, దీనివల్ల ఆహారపుకొఱత అటుంచి, నిలవడానికి నీడ కూడా, కరువయేట్టు ఉంది. అని, ప్రభుత్వమూ, పత్రికలు, రేడియోలు, ఎన్నో విధాల నచ్చచెప్తున్నాయి. ప్రతీ డాక్టరూ ఈ విషయంలో సలహా చెప్పేందుకు సంసిద్ధులుగా ఉన్నారు. ఇదంతా మన సుఖంకోసమేగా? అసలు ఎంత ధనం, ఆరోగ్యం ఉన్న వాళ్ళకైనా యిద్దరు ముగ్గురు బిడ్డలకంటే ఎక్కువ ఉండటం క్షేమంకాదు. పుట్టిన వాళ్ళు లక్షణంగా, ఆరోగ్యంగా ఉంటే చాలనుకోవాలి. రోగాలూ, రొష్టులతో వాళ్లు బాధపడి, మనల్ని బాధపెట్టే చేసేపిల్లలు గంపెడుమంది ఉంటేమాత్రం ఎవరికి లాభం? అన్నింటికంటే ముందు మన ఆర్థికస్థితి ఆలోచించుకోవాలి ఏమంటావ్?

నీవన్నదంతా అక్షరాలా నిజమే కానీ కానీ!.

ఊఁఏమిటి నీ సందేహం?

మరేం లేదు అత్తయ్య ఏమంటుందో, మా పొరిగింటి చూడమ్మ అవులిస్తే పేవులెక్కపెడుతుంది. అంది భయంగా.

అదో-అదే వద్దనేది. అత్తయ్యలకీ, చూడమ్మలకీ దడిసి నీ సుఖం చూసుకోవా? ఈ అత్తయ్య, చూడమ్మలు నీ కష్టాల్లో ఆదుకొంటారా? నీ బిడల్ని ఆదరిస్తారా చెప్పు? యిది నీ వ్యక్తిగత సమస్య. ఈ విషయం మీ దంపతులిద్దరూ ఆలోచించుకొని నిర్ణయించుకోవాలి. యీ అమ్మలక్కల మాటలకి భయపడెట్టయితే జీవితంలో ముందుకు వెళ్లలేవు. యింతో, అంతో చదువుకొన్న దానివి, నీవే యిలా అయితే మిగతావాళ్ళ సంగతేంగాను?

మా వారు మొదట్నుంచీ చెప్తూనే ఉన్నారు. నేనే భయపడ్డాను. నీవన్నట్టు చేయటంలో నిజంగా చాలా సుఖం ఉంది. నా మీద ప్రేమతో నీవిచ్చిన మంచి సలహాకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలర్పిస్తున్నా అంది రమ ఆనందంగా.

"ఇప్పటికన్నా నా మాటల్ని అర్థం చేసుకొన్నావు. అంతే చాలు" సంతృప్తిగా నవ్వింది లీల. ★